



నటశిక్షణ

# సంస్కృత నాటక కర్తలు

"ప్రయోగాత్మక నాటక చక్రవర్తి"

## Er. కొత్తపల్లి బంగార రాజు

( రారాజు )

66


నటాలి

(Experimental Theatre Centre)

ప్రచురణలు

' నటాలి ' నట శిక్షణాలయంలో పోస్టల్  ట్యూషన్ కలదు-ఈ అవకాశమే మీ అదృష్టం !!!

---

నట శిక్షణ

# సంస్కృత నాటక కర్తలు

Er. కొత్తపల్లి బంగార రాజు (రారాజు)

---

విషయసూచిక

శుభాకాంక్షలు - Prof. G..S.N. RAJU

కొంగుబంగారం - డా. రామవరపు శరత్‌బాబు

ప్రపంచనాటకరంగానికి ఆరంభం భారతీయనాటకరంగం - Er. కొత్తపల్లి బంగార రాజు

---

సంస్కృత రూపకములు (సంక్షిప్తం) - 9

---

01) కాళిదాసు - 19

02) శ్రీహర్షుడు - 21

03) విశాఖదత్తుడు - 25

04) భాసుడు - 27

05) భవభూతి - 31

06) శూద్రకుడు - 33

07) భట్టనారాయణుడు - 36

08) మురారి - 37

09) రాజశేఖరుడు - 39

10) అశ్వఘోషుడు - 42

---

బోధాయనకృత - "భగవదజ్జుకం" - (ప్రహసనము) - సమీక్ష - 44

---

# సంస్కృత రూపకములు

విశ్వ సాహిత్యంలోనే నిత్య నూతన భావసృష్టికి, తాత్త్విక సృష్టికి, జీవిత పరమార్థానికి, కవితా పారమ్యానికి, భారతీయాలోచనా ఫణితికి, సౌందర్యానుభూతికి ప్రతీకలుగా నిలిచినవి మన సంస్కృత రూపకములు.

నాటకం కేవలం కథనం కాదు. వ్యక్తిత్వ దర్పణం. జీవితానికి అనుకృతి. నాటక కర్త ప్రజ్ఞాచక్షువుతో సమకాలీన సంఘంలోని వ్యక్తులను సందర్శిస్తాడు.వారి దైనందిన జీవిత సరళికి సమీపంగా తన నాటకాన్ని మలుస్తాడు. అందుకే గొప్ప గొప్ప నాటకాల్లోని ఇతివృత్తాలు, సంభాషణలు, పద్యాలు, సన్నివేశాలు ఇప్పటికీ రస సృష్టికి కారణమౌతున్నాయి.

భారతీయుల దార్శనికతను తెలిపేవి వేదాలు, సంస్కృతి వైభవాన్ని వెలార్చేవి కావ్యాలు. జీవన విధానంలోని చైతన్యాన్ని రూపుకట్టించేవి రూపకాలు. సంస్కృత సాహిత్యం భారతీయతకు ప్రతిబింబం. సజీవ ప్రక్రియలతో సమున్నత ఫణుతులను వెలార్చిన సంస్కృత సాహిత్యం భారతీయ భాషా సాహిత్యాలను ప్రభావితం చేయటమే కాకుండా, ప్రపంచ సాహిత్యాలకు కూడా తన ప్రకాశాన్ని పంచిపెట్టింది. ప్రాచీన ప్రపంచ నాగరికతా వైభవాన్ని తెలుసుకోవాలన్నా, ఆధునిక భాషాశాస్త్ర పద్ధతులకు విలువ కట్టాలన్నా సంస్కృతంలో వెలసిన వాఙ్మయంతో విజ్ఞులకు పరిచయం నేటికీ తప్పని సరియైనదిగా భావించబడుతోంది.

నాటకాలు ప్రదర్శిస్తే చూచి ఆబాలగోపాలం ఆనందానుభూతిని పొందటం సామాన్య విషయం. ఆ ఆనందం ఎన్ని పొరల్లో సామాజికులకు చైతన్నాన్ని కలిగిస్తుందనేది ఆలోచించవలసిన విషయం. వస్తువు వాస్తవాన్ని వాస్తవంగా చిత్రిస్తే భౌతికమైన చమత్కారం కలుగుతుంది, భావప్రధానంగా చిత్రిస్తే మానసిక ఆహ్లాదం మోసులెత్తుతుంది, తత్త్వ సుందరంగా నిర్వహిస్తే రస ప్రవృత్తి రమిస్తుంది. వస్తువు నాయా విధాలుగా మలచాలంటే పాత్రల ప్రకృతులను, ప్రవృత్తులను, రసవృత్తులను నాటకాలలో ప్రధానం చేసి చిత్రించవలసి ఉంటుంది. సంస్కృత నాటక కర్తలు ఈ మూడింటినీ చిత్రిస్తూనే రసవృత్తులకు ప్రాధాన్యమిచ్చారు. అందువలన అవి అజరామరాలుగా ఉండిపోయాయి.

నాటకంలో రసవృత్తి నిర్వహణం చిన్న విషయం కాదు. సామాజికుల జన్మాంతరసౌహృదాలను జాగృతం జేసి, ద్రవింపచేసి, వికసింపచేసి, తన్మయీ భావన యోగ్యతతో అనుభవరుచిగా మార్చాలి. ఆ మార్గంలో సంస్కృత నాటక కవులు వివిధ ప్రయోగాలు చేశారు.

సంస్కృత రూపక సాహిత్యం గురించి తెలుసు కోవాలంటే కొన్ని ముఖ్య విషయాలు ముందు తెలుసుకుంటే మంచిది.

(గమనిక: ఆంగ్లంలో అయితే ప్లే (PLAY) (నాటకం) మరియు ప్లే లెట్ (PLAY-LET) (నాటిక) అని రెండు విధములు మాత్రమే ఉన్నవి. డ్రామా (DRAMA) ని కూడా తెలుగులో నాటకం అంటాము. రూపకమును కూడా నాటకము అనే అంటాము. సాధారణంగా ప్రతి దాన్ని నటనతో కూడిన దాన్ని నాటకమని వ్యవహారికంలోగాని, సామాన్య అర్థంలో గాని 'నాటకము' అని అనేస్తుంటాము, రాసేస్తుంటాము. ప్రత్యేకించి చెప్పాలన్నా, రాయాలన్నా వివిధ పదములు ఉన్నాయి. నొక్కి వక్కాణించాలంటే ఆ యా పదములనే వాడాలి. పాఠకులు / ప్రేక్షకులు సందర్భాన్ని బట్టి స్వీకరించ ప్రార్థన.)

---

## <u>సంస్కృతములో దశ విధ రూపకములు కలవు. అవి :</u>

***1) <u>నాటకము</u> :***

**ఇతివృత్తము** : ప్రఖ్యాతము ; **నాయకుడు** : ప్రఖ్యాతుడును, ఉదాత్తుడును అయిన రాజర్షి ; **అంకములు** : 5 నుండి 10 ; **రసములు** : శృంగారము లేదా వీరము అంగిరసము; తక్కినవి అంగరసములు ; **విశేషములు** : పతాకా-ప్రకరీ నాయకులు దివ్యులు కావచ్చును. నాటక- ప్రకరణము లందలి అంకములు మహాజన పరివారములు కారాదు; 4-5 కార్యపురుషులున్నచో చాలును. బహు విధములగు సుఖ-దుఃఖములతో కూడిన రాజుల చరితమే ఇందులో ఉండవలెను. నాటకమునందు సర్వరూపముల అంశములునుఇమిడి ఉండును.

ఉదా : అభిజ్ఞాన శాకుంతలము, మహావీర చరిత్రము.

***2) <u>ప్రకరణము</u> :***

**ఇతివృత్తము** : కల్పితము.(అనార్షము. లేదా ఆహార్యము కూడ కావచ్చును) ; **నాయకుడు** : విప్ర-వణిక్-సచివ-పురోహిత-అమాత్య-సార్థవాహులలో ఎవరో ఒకరు ; **అంకములు** : 5 నుండి 10; **రసములు** : శృంగారము అంగిరసము ; **విశేషములు** : ఇది చాలా విషయాల్లో నాటకముమునకు సమానము; కాని, దివ్యుల చరితము వర్ణితము కారాదు. రాజోచిత సంభోగము ప్రదర్శించబడరాదు. ఇదిదాస-విట-శ్రేష్ఠియుతమును వేశ్యాస్త్రీకృత శృంగారోపేతమును కావలయును.

ఉదా : **మృచ్ఛకటికము, మాలతీమాధవము (సం), వరవిక్రయము (తె)**, శారిపుత్ర.

***3) <u>భాణము</u> :***

**ఇతివృత్తము** : కల్పితము. ; **నాయకుడు** : ధూర్తుడు లేదా విటుడు ; **అంకములు** : 1 ; **రసములు** : శృంగారము (విస్మయము అంగము) ; **విశేషములు** : ఇందు లాస్యాంగములు విధిగా ఉండును. ఏక పాత్ర హార్యము. అతడు తాననుభవించిన విషయములను లేదా ఇతరులను భవించిన విషయములను ఆకాశపురుషభాషిత యుక్తముగా వర్ణించును.

ఉదా : శృంగారమంజరి, లీలామధుకరము.

---

---

## 01) కాళిదాసు

---

---

కాళిదాసు భారతీయ కవుల్లోనే కాక ప్రపంచకవుల్లోనే అగ్రగణ్యుడు. కాళిదాసు కవిత్వం సార్వకాలికం, సార్వభౌమికం కూడా.

కాళిదాసు క్రీ.శ. 4 వ శతాబ్దమువాడుగా పరిశోధకులు గుర్తించారు. ఇంకా అనేకులు అనేక విధాలుగా కాల నిర్ణయాలు చేశారు.

కాళిదాసు ఉజ్జయినీ నగరవాసి అని విమర్శకుల అభిప్రాయము. జన్మస్థలం గురించి కూడా అనేకులు వివిధ రకాలుగా అంచనాలు వేశారు.

కాళికాదేవి భక్తుడు కావడంవల్ల 'కాళిదాసు' అనే పేరు వచ్చింది. కాళిదాసు మొదట ఏమియూ తెలియని అజ్ఞుడైయుండెననియు తరువాత కాళికాదేవి అనుగ్రహమున 'మహాకవి' అయినాడని చెప్పుదురు. అసలు పేరు 'హరిషేడ్' అని కృష్ణచరిత కావ్యం బట్టి తెలుస్తుంది. విక్రమాదిత్యుని ఆస్థానములోని నవరత్నములలో ఒకడు. కవిచక్రవర్తి. మహాకవి. కవికుల గురువు, భారతీ విలాస బిరుదులు కలవు. ఉపమాలంకార ప్రయోగంలో సిద్ధహస్తుడు.

కాళిదాసు విప్రుడు. శైవుడు కాకపోయినను శివునియందు భక్తికలవాడు. యాత్రలపై ఆసక్తి ఎక్కువగాకలవాడు. ఉత్తరభారతమునందు అన్నిప్రాంతములందును పర్యటించాడు. వేద విద్యల యందు ప్రావీణ్యముకలదు. ఉపనిషత్తులు, భగవద్గీత, పురాణములు, సాంఖ్య వేదాంతాదులతో నాతడు సుపరిచితుడు. వైద్యము, జ్యోతిషము మొ॥ శాస్త్రములందు ప్రవేశము కలదు.

కాళిదాసు మూడు నాటకాలు (దృశ్యకావ్యములు) రచించాడు.

1) అభిజ్ఞాన శాకుంతలం (నాటకము) - ఇది ఉత్తమోత్తమ రూపకము. (ఐతిహాసికం)

2) విక్రమోర్వశీయము (ఔత్తరాహులు దీనిని త్రోటకము అన్నారు, దాక్షిణాత్యులు దీనిని నాటకముగానే పరిగణించిరి.) (పౌరాణికం లేదా వైదికం)

3) మాళవికాగ్నిమిత్రము (నాటకము) (చారిత్రకం)

నాయకులు క్రమంగా 1) ఒక మహాసార్వభౌముడు, 2) ఒక చక్రవర్తి, 3) ఒక రాజు.

నాయికలు క్రమంగా 1) శకుంతల స్వర్గతల భూతల వాసుల బిడ్డ, 2) ఊర్వసి సహజంగా స్వర్గవాసిని అయి శాపవశాన భూలోకవాసిని అయినది, 3) మాళవిక భూలోకంలో ఒక రాజ సహోదరియై ఒక మహారాజుకు ప్రేమభూమి అయినట్టిది.

1) శకుంతలకు మృగాల మీదా, పూలమొక్కల మీదా బాగా వాత్సల్యం, 2) ఊర్వసి ప్రణయైక జీవిని, 3) మాళవిక నాట్యకళలో కౌశలం కలది.

నాయకులు ముగ్గురూ దక్షిణ నాయకులే. దక్షత కలవారే.

ఈ మూడింటిలోను ప్రత్యేక ప్రతినాయకుడంటూ లేకపోవడం ఒక వైచిత్రి!

మూడింటిలోను విదూషకుడు మృదువైన హాస్యాన్ని శృంగారానికంగంగా సంతరించినాడు.

కాళిదాసుని కళాప్రతిభ సాటిలేనిది, విశ్వనాటక సాహిత్యంలోనే విశిష్టమైనది "**అభిజ్ఞాన శాకుంతలం**" నాటకం. శకుంతలా దుష్యంతుల ప్రణయం, గాంధర్వ వివాహం, సమాగమ ప్రయత్నం, దాని వైఫల్యం, ఎడబాటు, కలయిక భిన్నాంశాలుగా ఇతివృత్తం ఉంది. మూలమైన భారత కథలో లేని కల్పన ఉంగరం వృత్తాంతం. గాంధర్వ విధిని దుష్యంతుడు శకుంతలను వివాహమాడి హస్తినకు పోతూ, తన నామాక్షరాంకితమైన ఉంగరం ఆమె వేలికి పెట్టి, దాని మీద ఉన్న అక్షరాలు ఎన్నో అన్ని రోజుల్లో ఆమెను రాజధానికి తీసుకొని పోతాను అనటంతో ఉంగరం ప్రాధాన్యం సంతరించుకొంది. అభిజ్ఞానం ఉంగరం. ఇది గుర్తు. దీని నుంచి గుర్తింపు. దానివలన స్మరణ. దానితో శకుంతలను తెలుసుకోవటం జరిగింది.

అభిజ్ఞాన పదానికి అర్థం- గుర్తింపు, గుర్తుకు తెచ్చుకోవటం, గుర్తుపట్టడం, ఆనవాలు సంకేతంగా గ్రహించవచ్చును. స్థూలంగా విశేషమైన జ్ఞానం అభిజ్ఞానం.

"**మాళవికాగ్నిమిత్రము**" ఐదు అంకముల సంస్కృత చారిత్రక నాటిక. ఇందులో విదూషక పాత్రకు సంస్కృత నాటక సాహిత్యంలో విశిష్ట స్థానం ఉంది. ఈ విదూషకడు హాస్యప్రియుడు, నర్మసచివుడు మాత్రమే కాదు, కామ మంత్రి. ఈ నాటక కథా గమనం అంతటినీ నడిపించింది విదూషకుడే. నాయకుడు శుంగవంశరాజు అగ్నిమిత్రుడు. అతని భార్య ధారణి. రాజు మాళవిక చిత్రపటాన్ని చూసి మోహితుడౌతాడు. 'మాళవిక' మాళవరాజు మాధవసేనుని చెల్లెలు. చివరికి మాళవికాగ్నిమిత్రుల వివాహం జరుగుతుంది.

"**విక్రమోర్వశీయము**" ఐదు అంకాలఉపరూపకం 'త్రోటకం'. పురూరవుడు నాయకుడు. దేవ వేశ్య అప్సరస ఊర్వశి నాయిక. పురూరవుని విక్రమం చేత ఊర్వశి పొందబడినది కాబట్టి నాటకానికాపేరు వచ్చింది. ప్రేమ పరాకాష్ఠ ఈ రూపకంలో కనిపిస్తుంది. సంస్కృత సాహిత్యంలో అరుదైన గేయరచన చతుర్థాంకంలో గుబాళిస్తుంది.



శకుంతల, మాళవిక, విదూషకుల పాత్రచిత్రణ నైపుణ్యానికి పరాకాష్ఠ. (ఫొటో: 'శకుంతల' నాటకం)

ఈ మూడు నాటకాలు ప్రపంచ భాషలన్నింటిలోకి అనువదించ బడ్డాయి. చాలా దేశాలలో ప్రదర్శించబడ్డాయి.

కాళిదాసు నాలుగు పద్య కావ్యములు రచించాడు.

1) ఋతుసంహారము - ఋతువర్ణన ప్రధానమైన కావ్యము.

---

---

# 05) భవభూతి

---

---

క్రీ.శ. 700 ప్రాంతమున 'కనౌజ్' ను పాలించిన రాజైన యశోవర్మ ఆస్థానము నందు వారే - 'వాక్పతి రాజు' (గౌడవాహో అనెడి ప్రాకృత కావ్యకర్త) మరియు 'భవభూతు'లని, కల్హణుని "రాజతరంగిణి"ని బట్టి తెలియుచున్నది. అందుచేత క్రీ.శ. 7 వ శతాబ్ది చివరగాని, 8 వ శతాబ్ది మొదట్లోగాని రచనలు చేసియుండును. కవికులగురువు అయిన కాళిదాసు తరువాత అంతటివాడుగా భవభూతి గుర్తించ బడ్డాడు. ఈతని కవిత్వము విశిష్టమైనది.

తన రచనలలో భవభూతి కొంత తన గురించి రాసుకొన్నాడు. దక్షిణాపథములో విదర్భ దేశమున పద్మపురములో ఉదుంబరులు అనే ఉత్తమ బ్రాహ్మణులు కలరు. వారిలో జాతూ (జతు) కర్ణీ - నీలకంఠుల పుత్రుడు. తల్లి పేరు జతుకర్ణి. తండ్రి పేరు నీలకంఠుడు. తాతపేరు భట్ట గోపాలుడు. భవభూతి పండిత వంశంలో జన్మించాడు. కాశ్యపగోత్రుడు. ఉదంబర బ్రాహ్మణుడు. కృష్ణ యజుర్వేదము -తైత్తరీయ శాఖకు చెందిన వాడుగా చెప్పబడుతున్న ఈతని పూర్వీకులు వేద వేదాంగ నిష్ణాతులు "పంక్తిపారంగులు"గ కీర్తింపబడిరి. వేదమీమాంసాదుల నభ్యసించాడు. నాటకాలంటే ఇష్టం. ఈ విషయం "మహావీరచరితము", "మాలతీమాధవము" నాటకాలను బట్టి గ్రహించవచ్చును.

అసలు పేరు భట్ట శ్రీకంఠుడు, అతని బిరుదు 'భవభూతి' అని కొందరు ఊహించగా, మిరాశి భవభూతి అన్నదే అతని అసలు పేరు అని "శ్రీకంఠ" అన్నది బిరుదనామమని అభిప్రాయపడ్డారు. "శ్రీకంఠ పద లాంఛనః భవభూతిర్నామ." అని నాటక ప్రస్థానంలో కవి చెప్పుకున్నాడు. "లాంఛన" అంటే బిరుదనామమని అర్థము. "శ్రీకంఠ అన్న బిరుదనామం గల భవభూతి" అని మొత్తానికి అర్థం. "శ్రీకంఠ" అన్నది బిరుదనామమని. అసలు పేరు "భవభూతి" అని కొందరు అభిప్రాయపడ్డారు.

భవభూతి పద - వాక్య - ప్రమాణ - తత్త్వజ్ఞుడు. తర్కము. మీమాంస. వేదాంతము తెలిసినవాడు. ఛందోవ్యాకరణముల యొక్కయు, తర్కమీమాంసల యొక్కయు, వేదోపనిషత్తుల యొక్కయు మరియు సాంఖ్యయోగముల యొక్కయు పరమార్థ లక్షణము నెరిగిన మహా విద్వాంసుడాయన. మహాకవి. భవభూతి సాంఖ్య యొగములందు వ్యాకరణ, న్యాయ సాంఖ్య యోగశాస్త్రము లందు పండితుడు. భవభూతికి నాట్య, అర్థ, కామశాస్త్రాదుల్లో మంచిప్రవేశమున్నది. పురాణాలను బాగా తెలిసిన వాడు. ఆయుర్వేదశాస్త్రంలో మంచి పరిచయం ఉంది. భవభూతి

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Samskruta+Nataka+Kartalu](http://kinige.com/book/Samskruta+Nataka+Kartalu)

* * *